కథ

# దిష్టిబొమ్మ

బొట్ల సురేష్



''లాలీ... లాలీ...
వటపత్ర సాయికి వరహాలలాలీ...
మురిపాల కృష్ణునికి ముత్యాల లాలీ..''
అంటూ లాలనగా..
గోరు వెచ్చని నీటితో తలంటింది అమ్మ...
పసిపాపాయికి!
పసిపాప ముసిముసి నవ్వులకు
తెగ సంబరపడింది అమ్మ.
''నా బంగారు కొండ.. వరాల కొండ,
నిన్ను చూస్తుంటే నా దిష్టే తగిలేట్టుంది''
అంటూ ప్రేమగా నిమిరింది.
కొబ్బరి నూనె తలకు పట్టించింది.

పాలబుగ్గలపై కాటుకతో 'దిష్టిచుక్క' పెట్టింది. ఇక్కడే మొదలైంది నా 'దిష్టి' ప్రస్థానం. ఈ ప్రస్థానంలో ఎన్నో మలుపులు చోటు చేసుకున్నాయి. ఆ మలుపులేంటో, వాటి వెనుక దాగివున్న కథేంటో మీతో విన్నవించుకునేందుకే ఈ 'ఆత్మఘోష'

ఓ రోజు మా ఊర్లో పెళ్లి జరుగుతోంది. పట్టుమని పది నెలలు కూడా లేవు. పసిడిమొగ్గ లాంటి పాప. పసిపిల్లలంటే ఇష్టపడని వారెవరుంటారు? అందరూ మురిపెంగా ఎత్తుకుని ఆడించారు. ఎక్కడా చూసినా ఆ పాపే. ఎవరి చేతుల్లో చూసినా ఆ పాపే. పెళ్లి అయిపోయింది.

సాయంత్రం అందరు ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోయారు. పాప భోరున విలపిస్తోంది. ఏమైందో తెలియదు. అమ్మ పాలిచ్చింది. అయినా ఏడుపు ఆగలేదు. ఏడుస్తూనే వుంది. ''పాపకు దిష్టి తగిలిందేమో, దిష్టి తీయండర్రా'' అంది ఒక ముసలావిడ. ఎండు మిరపకాయలు, ఉప్పు కలిపి పిడికిలిలో ఒడిసి పట్టి ''ఇరుగు దిష్టి, పొరుగు దిష్టి, నా దిష్టి, నీ దిష్టి, ఇక్కడున్న అందరి దిష్టి'' అని నాలుగు చుట్లు గిరగిరమని పాప చుట్టూ తిప్పి థూ..థూ. అంటూ పొయ్యిలో పడేసింది. పాప ఏడుపు ఆపింది. నాకు మాత్రం ఆశ్చర్యం కలిగింది.

కొత్తగా పెళ్ళయిన జంట ఇంట్లోకి ప్రవేశించే ముందు హారతులిచ్చి, గుమ్మడికాయతో దిష్టి తీసిగాని లోపలికి వెళ్లనివ్వరు. అదేమిటో వారు నన్ను నమ్మినంతగా వాళ్ళని వాళ్ళు నమ్మరని అప్పుడు తెలిసింది. పోనీలే, నా వల్ల మంచి జరుగుతుందంటే అంతకన్నా కావాల్సింది ఏముంది! వారి కాపురం మూడు పువ్వులు ఆరు కాయలుగా పదికాలాల పాటు పచ్చగా ఉండాలని ఆశీర్వదించాను.

చంద్రం బ్యాంకు మేనేజర్. పైసా పైసా కూడేసి ఈ మధ్యనే ఒక కొత్తకారు కొన్నాడు. ఇంట్లో ఉన్న పనివాడిచేత గుమ్మడికాయను తెప్పించి, దానిపై కర్పూరం వెలిగించి, కారు చుట్టూ ప్రదక్షిణలు చేసి, కారు ముందర పగులగొట్టించాడు కారుపై నరుల దిష్టి పడకూడదని. నాలుగు చక్రాలకింద నాలుగు నిమ్మకాయలు పెట్టి, కారుని స్టార్ట్ చేశాడు. నిమ్మకాయలు నలిగిపోయాయి. హమ్మయ్య 'దిష్టి' పనయిపోయిందని చంద్రం మురిసిపోయాడు.

మా ఊర్లో బ్రహ్మంగారని తెలుగు మాష్టారు ఉండేవారు. రిటైరైన తర్వాత వచ్చిన డబ్బుతో కొత్త ఇల్లు కట్టాడు. రెండస్తుల మేడ. గృహప్రవేశం రోజున బంధువులు, ఊళ్లోవాళ్లు చాలా మంది వచ్చారు. సందడే సందడి. పూజలు, పునస్కారాలు అయిపోయాయి. ఓ పెద్ద గుమ్మడికాయ తెచ్చి దాన్ని ఒక ఉట్టిలో వుంచి గుమ్మానికి వేలాడదీశాడు. అదేంటని అడిగితే ఇది గుమ్మం ముందు వుంటే ఇటు వైపుగా వెళ్లేవారి కళ్లు ఈ ఇంటిపై పడకుండా ఉంటాయని, నన్ను మొత్తం మీద గుమ్మానికి వేలాడదీశాడు. ఆ రోజునుంచి గుమ్మానికే వేలాడుతున్నాను. ఆ గృహంలో వున్న వారికి ఆయురారోగ్యం, అష్టైశ్వర్యాలు కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నాను?

మా ఇంటి ముందు ఓ పెద్ద జామచెట్టు. జామ విరగ్గాసింది. చుట్టు పక్కల ఉన్న వాళ్లందరి కళ్లు ఆ జామచెట్టుపైనే. నేను అప్పుడప్పుడు మాత్రమే జామచెట్టుకు కాపలా వుండేవాడిని. అందుకే మా తాతయ్య, పాదరక్షల్ని వాటి కొమ్మల చివరన వేలాడదీశాడు. ''ఎందుకు తాతయ్యా?'' అని అడిగాను. అపుడు మా తాతయ్య ''ఈ పండ్లను తుంచిన వారు చెప్పుదెబ్బల పాలయినట్టేరా, ఏ దొంగవెధవల కళ్లూ ఈ చెట్టు మీద పడకూడదనిరా'' అని అన్నాడు. ఇదో రకమైన మలుపు నా ప్రస్థానంలో.

తరువాత నా వేషం, భాష మారిపోయింది. ఇంతకుముందులాగా ఎండు మిరపకాయలు, పాదరక్షలు కాకుండా కొంచెం విలక్షణంగా మారింది. ప్యాంటు, చొక్కా తొడుక్కుని, కుండని తలగా అమర్చుకుని చేతిలో కర్ర పట్టుకుని చేను గట్టు మీద నిల్చున్నానంటే, చేలోకి అడుగుపెట్టడానికి పశువులకు హడల్. దూరంనుంచి చూసే దారంట పోయే వారికి మనిషిలా కనబడేసరికి పక్షులు, పశువులు చేను గలాయనే అనుకుని భయపడి అడుగుపెట్టేవి కావు. మిరప చేనులో నేనే. కంది చేనులో నేనే. మామిడితోటలో నేనే. కొబ్బరి తోటలో నేనే. రైతన్నలకు నేనంటే ఎంతప్రేమో! రాజావారిలా నన్ను ముస్తాబు చేసి చేను గట్టుపై నన్ను హీరోలా నిలబెడుతుంటే నాకు పరమానందం కలిగేది.

అనుకోకుండా ఓ రోజు.. పాడెపై నన్ను పరుండబెట్టి, మామూలుగా కాదు. మెడలో దండలు వేశారు. వాటితో పాటు ఓ పేరున్న బోర్డు తగిలించారు. డప్పు చప్పుళ్లతో ఘనంగా నన్ను ఊరేగించారు. మధ్యమధ్యలో టపాసులు పేల్చారు. అబ్బో! చెప్పాలంటే చాలా వున్నాయి. డాన్సులు, నినాదాలు, వీధులెంబడి వస్తుంటే జనం చోద్యం చూస్తున్నారు. నాకు ఇన్ని గౌరవమర్యాదలూ దక్కినందుకు నాలో నేనే పొంగిపోయాను. ఆ తర్వాత తెలిసింది అసలు సంగతి. చౌరస్తాకు రాగానే నన్ను కిందకు దించారు. నాకేం అర్థం కాలేదు. చుట్టూ చాలా మంది చేరారు. పోలీసులు వచ్చారు. 'డౌన్ డౌన్' నినాదాల హోరుతో అక్కడి ప్రాంగణమంతా మారుమోగింది. గుంపులో నుంచి ఒకడు నన్ను కాలితో తన్నాడు. అది చూసి అక్కడున్నవారంతా అదేపనిగా నన్ను తన్నడం మొదలెట్టారు. చీపుర్లతో కొట్టారు. ఆ తర్వాత ఒంటిపై పెట్రోలు పోసి అగ్గిపుల్ల గీశారు. మంటల్లో నేను..కాలిపోతున్నాను. వారి ఆనందం వారిదే కాని నా ఘోషను వినిపించుకునే నాథుడే లేడు. కారణం కోసం అన్వేషించాను. పెద్దల సభలో ఓ నాయకుడు మరో నాయకుణ్ని అనరాని మాటలన్నాడనే ఈ రాద్ధాంతం. 'అత్త మీది కోపం దుత్త మీద' అన్న చందాన ఆ నాయకుని బదులు నా ఒళ్ళంతా హూనం చేశారు. 'అంతటితో ఆగిందా పోరు అలలై సాగింది చూడు' అన్నట్టు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎక్కడో ఓ చోట రాజకీయ దుమారాలు రేగడం.

విమర్శలు -ప్రతివిమర్శలు, షరా మాములే. ఏ చిన్న గొడవైనా చీటికి మాటికి నన్ను రోడ్డున పడేయటం, కాల్చేయడం పరిపాటిగా మారింది. తెల్లారి ఏ పత్రిక చూసిన నా బొమ్మే. మాములుగా కాదు కలర్‌లో. దిష్టి బొమ్మ దహనం కథనం పాఠకులకు సుపరిచితమే. పాఠశాల స్థాయి

"ఆకాశంలో గ్రహాలు ఎన్ని ఉన్నా వెలుగు నిచ్చేది సూర్యుడొక్కడే
లోకంలో మ్యారేజ్ బ్యూరోలు ఎన్ని ఉన్నా పెళ్లి కుదిర్చేది కాకతీయ ఒక్కటే"

**కాకతీయ మ్యారేజెస్ ప్రై. లిమిటెడ్**
103, 109 & 203, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, చర్మాస్ వెనుక,
అమీర్‌పేట్, హైదరాబాద్ - 500 073.
ఫోన్ : 040-2374 7777, 09396 999 999


శ్రీమతి & శ్రీ చిరంజీవి యలమంచి

**FREE online registration & Free search**

**AN ISO 9001:2000 ORGANISATION**
www.kaakateeya.com
www.telugumarriages.com
www.kannadamarriages.com
www.tamilmarriages.com

| | | | |
|---|---|---|---|
| అమీర్‌పేట్ | 098481 55222 | చెన్నై (అన్నానగర్) | 093839 99999 |
| కూకట్‌పల్లి | 093913 11444 | (చెన్నై) టి. నగర్ | 093400 99993 |
| ఆర్‌టిసి క్రాస్ రోడ్స్ | 099855 47475 | (చెన్నై) పోరూర్ | 093855 99077 |
| దిల్‌సుఖ్‌నగర్ | 098485 66733 | (చెన్నై) తాంబరం | 093400 99993 |
| విజయవాడ | 093922 92939 | బెంగుళూరు | 093429 39345 |
| గుంటూరు | 098485 35375 | జయానగర్ | 093429 39343 |
| తెనాలి | 098480 31931 | మైసూరు | 093429 39342 |
| విశాఖపట్నం | 098481 63833 | కోయంబత్తూరు | 093457 94668 |
| రాజమండ్రి | 098485 35377 | సేలం | 093855 99066 |
| కాకినాడ | 098483 37378 | మధురై | 093603 35233 |
| ఖమ్మం | 093470 59988 | వెల్లూర్ | 093449 94400 |
| ఒంగోలు | 098487 11223 | తిరుచి | 098428 01111 |
| నెల్లూరు | 098481 97222 | పాండిచ్చేరి | 098421 27777 |
| తిరుపతి | 098485 35378 | ఈరోడ్ | 093855 99011 |
| కర్నూల్ | 093900 33815 | అనంతపూర్ | 093460 09348 |

www.kaakateeya.com

## వేడికాఫీ...



ఒకప్పటి కాలేజీ విద్యార్థులు, తమ కాలేజీ ఓల్డ్ స్టూడెంట్స్‌మీట్ ఫంక్షన్‌లో కలుసుకున్నారు. పాత ముచ్చట్లన్నీ అయ్యాక వారంతా కలిసి రిటైరైన తమ ఇంగ్లీష్ లెక్చరర్‌ని చూడడానికి ఆయన ఇంటికి వెళ్లారు. వారందర్నీ చూసి ఆయన చాలా సంతోషించారు.

కెటిల్‌లో అందరికీ కాఫీ కలిపి, దాన్ని ముందు గదిలోని టీ టేబుల్‌మీద వుంచాడు. ఆ తర్వాత వంటగదిలోకి వెళ్లి, ట్రేలో రకరకాల కప్పులని, గ్లాసులని తెచ్చాడు. కొన్ని పింగాణీవి, కొన్ని గాజువి, కొన్ని స్టీలువి, కొన్ని క్రిస్టల్‌వి. ఖరీదైనవి, చవకవి కూడా వాటిల్లో వున్నాయి.

'యు హెల్ప్ యువర్ సెల్ఫ్' చెప్పాడు లెక్చరర్. బిస్కట్లు వున్న మరో ట్రేని టేబుల మీద పెట్టి.

అందరూ తలో కప్పు లేదా గ్లాసు తీసుకొని, కెటిల్‌లోంచి కాఫీ వంపుకున్నారు. వారందరి చేతుల్లో వున్న గ్లాసులని కప్పులని గమనించి నవ్వుతూ చెప్పాడాయన.

"ఆ రోజుల్లో మీకు చెప్పకుండా వదిలేసిన పాఠం ఇప్పుడు చెప్తాను వినండి. కప్పులని మొదటగా తీసుకున్నవారు చూడడానికి బావున్నవీ, ఖరీదైనవి తీసుకున్నారు. తర్వాత తీసుకున్న వారు మిగిలిన చవకవి తీసుకున్నారు. మంచివి తీసుకోవడం మనకి సాధారణం. మనలోని వత్తిళ్లకి అసలు కారణం ఈ అలవాటే.

ఆయన చెప్పేది శ్రద్ధగా వినసాగారు పూర్వ విద్యార్థులు.


"మీ అందరి చేతుల్లోని కప్పులు ఒకే పనిని చేస్తాయి. కాఫీని కలిగి వుండడం. మీకు కావలసింది కూడా కాఫీ తప్ప కప్పుకాదు. ఇప్పుడు నేను చెప్పేది జాగ్రత్తగా విని గుర్తుంచుకోండి. జీవితం కాఫీ లాంటిది. మీ ఉద్యోగం, డబ్బు, సొసైటీలో మీ స్థానం మొదలైనవన్నీ కప్పుల్లాంటివి. అవన్నీ మీ జీవితాన్ని కొనసాగించే పరికరాలు మాత్రమే. మీరు తీసుకొన్న ఆ కప్పులు మీ జీవితపు క్వాలిటీని మార్చవు. చాలా తరచూ మీరు మీ దృష్టిని ఆ కప్పుల మీద వుంచి అందులోని కాఫీని అనుభవించడం మరిచిపోతుంటారు. దేవుడు కాఫీని తయారు చేస్తే, మనిషి కప్పుని ఎంచుకుంటాడు. ప్రతీదీ అత్యుత్తమైనది కావాలనుకున్నప్పుడే వత్తిడి వస్తుంది. సింపుల్‌గా జీవించండి. దయగా మాట్లాడండి. అన్నిటా ధర్మంగా వుండండి. అప్పుడు మీ కాఫీని బాగా ఎంజాయ్ చేయగలరు" నవ్వుతూ ముగించాడు.

– మల్లాది

నుండి విశ్వ విద్యాలయ స్థాయి వరకు, కంపౌండర్ స్థాయి నుండి పెద్ద డాక్టర్ల వరకు, గల్లీ నాయకుల నుండి ఢిల్లీ నాయకుల వరకు, చెత్త ఊడ్చే వారి దగ్గర నుండి ఇంజనీర్ల వరకు నేనంటే ప్రేమ, అభిమానం. ఎందుకంటే వారి ఉనికిని తెలియజేయడానికి ఇంతకంటే మంచి మార్గం లేదు కనుక. ప్రజా ఉద్యమాలకు ఈ రకంగా సహకరిస్తున్నందుకు నాకేం బాధలేదు. నా బాధంతా పనికిమాలిన వారి పేర్లు ప్లేకార్డులు మెడకు తగిలిస్తేనే బాధంతా. నా ద్వారా పది మందికి ఉపాధి కలుగుతుందంటే అంతకన్నా ఏంకావాలి. నన్ను తయారు చేసేవారికి పనేపని. రోజులో ఎక్కడో చోట ధర్నా జరగకపోదు. దిష్టిబొమ్మల అవసరం లేకపోలేదు.

ఈ మధ్య ఒక సంఘటన జరిగింది. దాని గురించి తెలిస్తే నవ్విపోతారు. రాజధానిలో ఓ సెంటర్‌లో ఓ పెద్ద రాజకీయ నాయకుని విమర్శిస్తూ, ఆయన పాలనా విధానాన్ని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మ(నన్ను)ను తగలబెట్టి కసి తీర్చుకోవాలని ఒక వర్గం రోడ్డు మీదికు చేరింది. అది చూసిన పోలీసులు 'అంత పెద్దనాయకుని దిష్టిబొమ్మ తగులబెడితే ఆయన పరువేం కావాలి' అని అనుకున్నారు. 'లాఠీలకు పని కల్పించైనా సరే! దిష్టిబొమ్మ కాలడానికి వీల్లేదు' అని శపథం చేశారు. ఉద్యమకారులకు, పోలీసులకు తోపులాట జరిగింది. ఫలితంగా నేను రెండు ముక్కలయ్యాను. తలా లేదూ మొండెమూ లేదు. రూపం వికృతమైంది. అసలే దిష్టిబొమ్మను కదా! ఎవ్వరిని ఏమి అనలేక ఊరకుండిపోయాను. అది తలుచుకుని నాకు నవ్వొచ్చింది. దిష్టిబొమ్మ(నా) కోసం ముష్టియుద్ధమే చేశారు. ప్రజలకు మంచి చేయలేరా.

ఎంత సేపు విమర్శలు -ప్రతి విమర్శలతో కాలాయాపన చేసే బదులు, పథకాలు అమలు చేయలేరా? ఈ నాయకులు అని నా మనసులో నేనే కుమిలిపోతున్నాను. నన్ను అందరు చులకన చేస్తారు. నా పేరు దిష్టిబొమ్మని ముష్టిపేరు పెట్టారు.




ప్రజా సమస్యల్ని పరిష్కరించాలంటూ చేసే ఆందోళనల్లో నేను భాగమే. సమాజంపై నాకూ ప్రేమ వుంది. సమాజా నికే నాపై ప్రేమ లేదు. ఇంతమందికి ఇన్ని రకాలుగా ఉపయోగపడే నన్ను దిష్టిబొమ్మ అంటు న్నారే! ప్రజా సమస్యలను పక్కదోవ పట్టించి, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించే ప్రజా నాయలను ఏమంటారు? తన కళ్లముందే అన్యాయం జరుగుతున్నా, నేరాలు- ఘోరాలు జరుగుతున్నా, సాటి మనిషి చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నా, పట్టించకోని సగటు జీవిని ఏమంటారు? మీరే ఆలోచించండి! వస్తా! నేను చాలా బిజీ మరో చోట కాలిపోవడానికి సిద్ధపడాలి. సమయం ఆసన్నమైంది. సమయం చాలా విలువైనది.

★